క్లుప్తంగా

రాథోడ్‌కు నివాళి



నివాళులర్పిస్తున్న గ్రామస్తులు

కడెం: మండలంలోని మాసాయిపేట్ గ్రామంలో మాజీ ఎంపీ రాథోడ్ రమేశ్‌కు చిత్రపటానికి రాథోడ్ అభిమానులు, గ్రామస్తులు మంగళవారం పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన చేసిన సేవలను కొనియాడారు. కొరిపెల్లి దినకర్‌రెడ్డి, హైమద్, ముంజ ప్రసాద్, రాముగౌడ్, పోషన్న, రాజేందర్, రాజేశ్వర్ బుర్ర రమేశ్, బుర్ర సాయికుమార్, పోషగౌడ్, నర్సయ్య, వెంకటేశ్, గంగన్న, శ్రీనివాస్ ఉన్నారు.

కేజీబీవీ విద్యార్థినికి ప్రథమ బహుమతి



గాయత్రి

నర్సాపూర్(జి): పర్యావరణ దినోత్సవం సందర్భంగా తెలంగాణ నేషనల్ గ్రీన్ కోర్ ఆధ్వర్యాన జిల్లాకేంద్రంలో నిర్వహించిన పోస్టర్ మేకింగ్ పోటీలో నర్సాపూర్(జి) కేజీబీవీ విద్యార్థిని ఎం.గాయత్రి ప్రతిభ కనబర్చి ప్రథమ బహుమతి సాధించింది. ఇన్‌చార్జి ఎస్‌ఓ అన్నపూర్ణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆమెను అభినందించారు.

రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం



క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

దస్తురాబాద్: స్థానిక కుమురంభీం చౌరస్తాలో మంగళవారం తుడుందెబ్బ ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భం వారు మాట్లాడుతూ ఇంద్రవెల్లి అమరవీరుల స్థూపం వద్ద స్మృతి వనానికి శంకుస్థాపన, భూమి పూజ చేయడం సంతోషంగా ఉందన్నారు. ఇంతటి గొప్ప పనులు చేపట్టిన సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. తుడుందెబ్బ మండల అధ్యక్షుడు మెస్రం సురేందర్, ప్రధాన కార్యదర్శి కిరణ్, నాయకులు మహేశ్, మహేందర్, నరేశ్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

జూనియర్ కళాశాల తనిఖీ



కళాశాలను పరిశీలిస్తున్న డీఐఈవో

ముధోల్: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను డీఐఈవో పరుశురాం మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు. రికార్డులను పరిశీలించి ఆధ్యాపకులకు పలు సూచనలు చేశారు. ప్రిన్సిపాల్ కైసర్ పాషా, అధ్యాపకులు శ్రీనివాస్, గంగాధర్, ప్రశాంత్, రహమాన్, పద్మ, గణేశ్ ఉన్నారు.

సుబ్రహ్మణ్యేశ్వరస్వామికి పూజలు



అభిషేకం నిర్వహిస్తున్న పూజారి

నిర్మల్‌చైన్‌గేట్: స్థానిక హరిహరక్షేత్రం మల్లన్నగుట్ట ఆవరణలో గణపతి సుబ్రహ్మణ్యేశ్వరస్వామికి మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం నుంచి పూజారి పూజా కార్యక్రమాలు చేపట్టారు. వివిధ ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చారు. తిరుమల నర్సింగ్ హోమ్ డాక్టర్ రమేశ్‌రెడ్డి సుబ్రహ్మణ్యేశ్వరస్వామికి కేజీ వెండిని బహూకరించారు.

సమీకృత వ్యవసాయంపై దృష్టి సారించాలి

కుంటాల: రైతులు సాగులో సమీకృత వ్యవసాయంపై దృష్టి సారించాలని ప్రోగ్రెసివ్ ఫార్మర్ మల్లికార్జునరెడ్డి, కమిషనరేట్ ఏడీఏ సుధాకర్ పేర్కొన్నారు. పోలవరం రైతు నేస్తం కార్యక్రమంలో రైతులకు పంటల సాగుతోపాటు కోళ్ల, గొర్రెల, చేపల పెంపకంపై సందేహాలను నివృత్తి చేశారు. భైంసా ఏడీఏ వీణ, ఏవో సోమలింగారెడ్డి, ఏఈవోలు ఉన్నారు.

కేంద్ర నిధులతో అభివృద్ధి పనులు

- బీజేపీఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి



గుండంపల్లిలో డబుల్ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఏలేటి మహేశ్వర్‌రెడ్డి

దిలావర్‌పూర్: నిర్మల్ నియోజకవర్గంలో రూ.50 కోట్ల కేంద్ర నిధులతో పలు అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు బీజేపీఎల్పీ నేత, ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి తెలిపారు. దిలావర్‌పూర్ మండలంలోని న్యూలోలం గ్రామంలో వన మహోత్సవంలో భాగంగా భీమన్న ఆలయ ప్రాంగణంలో మంగళవారం పండ్ల మొక్కలు నాటారు. గుండంపల్లి గ్రామంలో రూ.10 కోట్లతో డబుల్ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్‌హెచ్ 61 దిలావర్‌పూర్ రోడ్డు నుంచి దిలావర్‌పూర్ మీదుగా గుండంపల్లి వరకు విస్తరణ పనులు కొనసాగుతాయన్నారు. గుండంపల్లిలో సెంట్రల్ లైటింగ్ ఏర్పాట్లు చేస్తామన్నారు. టెంబుర్ని రోడ్డును పీఆర్ నుంచి ఆర్‌అండ్‌బీకి బదలాయించే వరకు మరమ్మతులు విస్తరణకు సైతం నిధులు సమకూరుస్తామన్నారు. గుండంపల్లి రోడ్డు పనులకు అవసరమైతే మరో రూ.6 కోట్లు కేటాయిస్తామన్నారు. సముందర్‌పల్లిలో తాగునీటి కోసం సత్వరం చర్యలు చేపడుతామన్నారు. గుండంపల్లి, చెర్లపల్లి ఎస్టీ కమ్యూనిటీ భవన నిర్మాణాలకు చెరో రూ.5 లక్షలు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. నిర్మల్‌లో ప్రతీ వర్షాకాలంలో ఎదురవుతున్న సమస్య దృష్ట్యా ప్రత్యేక డ్రెయినేజీ వ్యవస్థ కోసం రూ.1.50 కోట్లు మంజూరు చేశామన్నారు. శాశ్వత పరిష్కారానికి అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ వ్యవస్థ కోసం కేంద్రానికి నివేదించామన్నారు. కాగా, దివ్యాంగులకు ఉచిత బస్సు సౌకర్యం వర్తింపజేసేలా అసెంబ్లీలో ప్రస్తావించాలని ఏలేటికి గుండంపల్లిలో నారాయణ విన్నవించాడు.

బీఆర్‌ఎస్ బాటలోనే కాంగ్రెస్

గత బీఆర్‌ఎస్ బాటలోనే కాంగ్రెస్ ప్రభుత్వం నడుస్తోందంటూ ఏలేటి దుయ్యబట్టారు. రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి దారుణంగా ఉందన్నారు. ఏగ్రామానికి వెళ్లినా సమస్యలు ఉన్నాయన్నారు. రుణమాఫీ కోసం ప్రభుత్వం రూ.30 వేల కోట్లు అప్పు చేసిందని, ఇంకా రూ.30 వేలకోట్ల కోసం ప్రయత్నిస్తూనే ఉందని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే నల్లా ఇంద్రకరణ్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు రమణారెడ్డి, బీజేపి మండల అధ్యక్షుడు శైలేశ్వర్, నాయకులు పాల్గొన్నారు. అంతకుముందు న్యూలోలం గ్రామంలో జరిగిన వనమహోత్సవంలో అడిషనల్ కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, ఎంపీడీవో అరుణారాణి, తహసీల్దార్ స్వాతి, ఎంపీవో అజీజ్‌ఖాన్, ఏపీవో దివ్యారెడ్డి, ఏపీఎం సులోచన ఉన్నారు.



కమల్‌కోట్‌లో రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న మహేశ్వర్‌రెడ్డి

సోన్‌లో..

సోన్: మండల కేంద్రంలోని ఐబీ నుంచి మాదాపూర్, పాక్‌పట్ల గాంధీనగర్ వరకు రూ.13 కోట్ల నిధులతో డబుల్ రోడ్డు పనులకు ఏలేటి మహేశ్వర్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. అనంతరం వన మహోత్సవంలో మొక్కలు నాటారు. ఎంపీపీ మానసరెడ్డి, ఎంపీడీవో సురేష్, ఎంపీవో కలీల్ హైమద్, ఏపీవో మంజుల, ఆర్‌అండ్‌బీ ఈఈ శంకరయ్య, బీజేపీ నేతలు ఉన్నారు.

మామడలో..

మామడ: కమల్‌కోట్ గ్రామంలో రోడ్డు నిర్మాణ పనులకు ఏలేటి మహేశ్వర్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. కమల్‌కోట్ నుంచి గుమ్మిర్యాల్ తండా, జాతీయ రహదారి నుంచి బూరుగుపల్లి మీదుగా గాయిద్‌పల్లి వరకు రోడ్డు నిర్మిస్తామని తెలిపారు. నాయకులు మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్‌రెడ్డి, కొండ్ర రాజారెడ్డి ఉన్నారు.

నాణ్యమైన భోజనం అందించాలి



సోన్: అరటి పండ్ల నాణ్యతను పరిశీలిస్తున్న ప్రత్యేక అధికారి రాజేశ్వర్‌గౌడ్



నర్సాపూర్(జి): సరుకులను పరిశీలిస్తున్న ఎంపీడీవో పుష్పలత

దస్తురాబాద్: విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని తహసీల్దార్ నవాజ్ సర్ఫరాజ్ పేర్కొన్నారు. కలెక్టర్ ఆదేశాలతో మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ కళాశాలను మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. వర్షాకాలంలో వ్యాధులు ప్రబలే ఆవకాశం ఉన్నందున కిచెన్, స్టోరూమ్ శుభ్రంగా ఉంచాలన్నారు. విద్యార్థులకు ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు నిర్వహించాలన్నారు. ఎస్‌ఓ తిరుమల, ఏఎన్‌ఎం నర్మద, సిబ్బంది ఉన్నారు.

సోన్: మండలంలోని లెఫ్ట్ పోచంపాడ్ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల, కళాశాల, పాక్‌పట్ల జెడ్పీ ఉన్నత పాఠశాలను మండల ప్రత్యేక అధికారి రాజేశ్వర్‌గౌడ్, కేజీబీవీని ఎంపీడీవో సురేష్ మంగళవారం తనిఖీ చేశారు. లెఫ్ట్ పోచంపాడ్ గురుకుల పాఠశాలలో బియ్యం, అరటిపండ్ల నాణ్యతను పరిశీలించారు. అమ్మ, ఆదర్శ కమిటీల ఆధ్వర్యంలో పాక్‌పట్ల జెడ్పీ ఉన్నత పాఠశాల పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు. అనంతరం పాఠశాల రికార్డులను పరిశీలించారు. ప్రిన్సిపాల్ సరస్వతి, హెచ్‌ఎం వెంకన్న తదితరులు ఉన్నారు.

కుంటాల: మండలంలోని ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాల్లో మధ్యాహ్న భోజనాన్ని అధికారులు పరిశీలించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. నాణ్యమైన భోజనం అందించాలన్నారు. డీపీవో శ్రీనివాస్, తహసీల్దార్ ఎజాజ్ అహ్మద్ ఖాన్, ఎంపీడీవో ఎంఏ.రహీం, వైస్ ప్రిన్సిపాల్ శ్రీకాంత్, కార్యదర్శి రాజబాపు ఉన్నారు.

కుభీర్: కుభీర్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని ఎంపీవో గోవర్దన్ పరిశీలించారు. భోజనం చేసి రుచి చూశారు. ఈవో విజయ్, పాఠశాల హెచ్‌ఎం జె.సాయన్న, ఉపాధ్యాయులు గంగారాం, సంగి రాజేశ్వర్ ఉన్నారు.

ఖానాపూర్: పట్టణంలోని సుభాష్‌నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను ప్రత్యేక అధికారి మదన్‌మోహన్ మంగళవారం తనిఖీ చేశారు. పాఠశాలలో సౌకర్యాలు, విద్యార్థుల హాజరు, మధ్యాహ్న భోజన నిర్వహణను పరిశీలించారు. ఐకేపీ సీసీ టీకేసింగ్, ఉపాధ్యాయులు ఉన్నారు.

నర్సాపూర్(జి): మండల కేంద్రంలోని ప్రభుత్వ జెడ్పీ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన వంట సరుకులను ఎంపీడీవో పుష్పలత పరిశీలించారు. హెచ్‌ఎం కిషన్‌రావు, సూపరింటెండెంట్ అనంత విశ్వేశ్వరరావు, ఉపాధ్యాయులు ఉన్నారు.

సారంగాపూర్: జామ్ కస్తూరిబాగాంధీ బాలికల గురుకులాన్ని తహసీల్దార్ శ్రీదేవి తనిఖీ చేశారు. భోజనం పరిశీలించారు. భోజనం రుచికరంగా ఉండేలా చూడాలని ప్రత్యేకాధికారి అన్నపూర్ణకు సూచించారు. పాఠశాలకు సంబంధించిన రికార్డుల్లో తగిన విషయాలు లేవని గుర్తించారు. మరో రెండు రోజుల్లో తనిఖీకి వచ్చే సమయంలో రికార్డులను సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు.

పరిసరాల పరిశుభ్రత పాటించాలి



సోన్: న్యూబొప్పారం గ్రామంలో డ్రైడేలో పాల్గొన్న డాక్టర్ సమత

దస్తురాబాద్: పరిసరాల పరిశుభ్రత పాటించాలని ఎంపీడీవో రమేశ్ సూచించారు. మండలంలోని కోండపేట, మున్యాల, భూత్కూర్, దస్తురాబాద్, గోడిసీర్యాల గోండుగూడా గ్రామాల్లో మంగళవారం డ్రైడే కార్యక్రమాన్ని చేపట్టారు. నిల్వ ఉన్న నీటిని పారబోశారు. వ్యక్తిగత, ఇంటి పరిసరాల శుభ్రతతోనే వ్యాధులకు దూరంగా ఉండవచ్చునని తెలిపారు. పీహెచ్‌సీ వైద్యాధికారి నాగరాజు, హెల్త్ సూపర్‌వైజర్ లలిత, పంచాయతీ కార్యదర్శులు సత్యనారాయణ, రామకృష్ణ, రాజేశ్వరి, శ్రీనివాస్‌రెడ్డి, ఆశ కార్యకర్తలు, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

సోన్: మండలంలోని న్యూవెల్మల్, బొప్పారం గ్రామాల్లో మంగళవారం డ్రైడే కార్యక్రమం నిర్వహించారు. ఇంటి పరిసరాల వద్ద నీరు నిల్వ లేకుండా చూడాలని పీహెచ్‌సీ వైద్యురాలు సమత పేర్కొన్నారు. కార్యదర్శులు భూపాల్‌రెడ్డి, లక్ష్మణ్, గ్రామ పంచాయతీ, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

పచ్చదనంతో కళకళలాడాలి



కుంటాలలో మొక్క నాటుతున్న డీపీవో శ్రీనివాస్



లక్ష్మణచాంద: మొక్కలు నాటుతున్న ఎంపీపీ

కుంటాల: పల్లెలన్నీ పచ్చదనంతో కళకళలాడాలని డీపీవో శ్రీనివాస్ పేర్కొన్నారు. వన మహోత్సవంలో భాగంగా మంగళవారం కుంటాలలో మంగళవారం మొక్కలు నాటారు. జిల్లా వ్యాప్తంగా 28 లక్షల మొక్కలు నాటించేందుకు చర్యలు చేపట్టామని అన్నారు. 396 గ్రామ పంచాయతీల ఇళ్లలో 8లక్షల 8వేల మొక్కలు నాటించాలని ఆదేశించారు. ఎంపీడీవో ఎంఏ.రహీం, పంచాయతీ కార్యదర్శి రాజబాపు, సిబ్బంది రాజేశ్వర్, శిరీష, దిలీప్ ఉన్నారు.

తానూరు: గ్రామాల్లో వన మహోత్సవ లక్ష్యం పూర్తిచేయాలని ఎంపీడీవో అబ్దుల్ సమత్ సూచించారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఉపాధిహామి సిబ్బంది టీఏలు, ఏపీఓలకు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఎంపీవో మోహన్‌సింగ్, ఏపీవో గంగాధర్ ఉన్నారు.

లక్ష్మణచాంద: మండల కేంద్రంలో ఎంపీపీ అడ్వాల పద్మ మొక్కలు నాటారు. జెడ్పీటీసీ రాజేశ్వర్, ఎంపీడీవో రాంప్రసాద్, ఎంపీవో నసీరుద్దీన్, నాయకులు పాల్గొన్నారు.

లోకేశ్వరం: మండల కేంద్రంలోని పల్లెప్రకృతి వనం ఆవరణలో జెడ్పీ మాజీ చెర్మన్ లోలం శ్యాంసుందర్ మొక్కలు నాటారు. జెడ్పీటీసీ కళావతి, ఎంపీపీ లలిత, వైస్ ఎంపీపీ నారాయణ్‌రెడ్డి, ఏపీవో జగన్నాథ్, పీఏసీఎస్ చెర్మన్ రత్నాకర్‌రావు, నాయకులు దత్తురాం పటేల్, భోజన్న, శంకర్‌గౌడ్, సాయన్న ఉన్నారు.

పెంబి: పస్పుల, హరిచంద్‌తాండ, వెంకంపోచంపాడ్ గ్రామాల్లో ఎంపీడివో రమాకాంత్ మొక్కలు నాటారు. ఎంపీవో రత్నాకర్‌రావు, ఏపీవో రాజశేఖర్, ఏపీఎం గంగారెడ్డి, కార్యదర్శులు, అంగన్‌వాడీ టీచర్లు, పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

ఖానాపూర్: సత్తన్‌పల్లి గ్రామంలో ఎంపీపీ మోహిద్ మొక్కలు నాటారు. ఎంపీడీవో సునీత, గ్రామస్తులు, తదితరులు ఉన్నారు.

ఐదెకరాల్లోపు వారికే భరోసా ఇవ్వాలి



హాజరైన రైతులు

సారంగాపూర్: మండల కేంద్రంతోపాటు ఆలూరు, స్వర్ణ గ్రామాల్లోని రైతు వేదికల్లో మంగళవారం ఏవో రాజశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో రైతుభరోసాపై రైతుల నుంచి అభిప్రాయ సేకరణ చేపట్టారు. ఇందులో దాదాపు 70శాతం మంది రైతులు ఐదెకరాల్లోపు వ్యవసాయ భూములు ఉన్నవారికి పెట్టుబడిసాయం అందించాలని తమ అభిప్రాయం వ్యక్తం చేశారు. మిగతా రైతులు పదెకరాల్లోపు రైతులకు ఈ పథకం వర్తింపజేయాలని తమ అభిప్రాయాన్ని తెలియజేశారు.

దిలావర్‌పూర్: దిలావర్‌పూర్‌లోని బన్సపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ కార్యాలయంలో చైర్మన్ పి.వీ. రమణారెడ్డి అధ్యక్షతన మంగళవారం రైతుభరోసాపై ప్రత్యేక మహాజన సభ సమావేశం నిర్వహించారు. పదెకరాల వరకు ఉన్న వారికి ఇవ్వాలని రైతులు సూచించినట్లు సభలో తీర్మానం చేశారు. సీఈవో సుకుమార్, ఉపాధ్యక్షుడు భోజన్న, డైరెక్టర్లు పాల్గొన్నారు.

అదనపు బస్సులు నడపాలని ఆందోళన



ఆందోళన చేస్తున్న గ్రామస్తులు

మామడ: జిల్లాకేంద్రం నుంచి పొన్కల్ గ్రామం వరకు అదనపు ఆర్టీసీ బస్సులు నడపాలని గ్రామస్తులు ఆందోళన చేపట్టారు. మండలంలోని పొన్కల్ గ్రామం వద్ద మంగళవారం బస్సును ఆపి నిరసన తెలిపారు. 50 నుంచి 60 మందితో వెళ్లాల్సిన బస్సులో వందకు పైగా ప్రయాణికులను తీసుకెళ్లడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అదనపు బస్సులు నడపాలని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోలేదన్నారు. గంటకు పైగా బస్సును నిలిపివేయడంతో పోలీసులు అక్కడికి చేరుకున్నారు. ఆర్టీసీ అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని గ్రామస్తులకు సర్దిచెప్పడంతో ఆందోళన విరమించారు.

అందరి సహకారంతో మండల అభివృద్ధి



ముధోల్: సన్మానిస్తున్న ప్రజాప్రతినిధులు తదితరులు

లోకేశ్వరం: అందరి సహకారంతో ఐదేళ్లలో మండల అభివృద్ధి సాధ్యమైందని జెడ్పీ మాజీ చైర్మన్ శ్యాం సుందర్ అన్నారు. ఎంపీటీసీల పదవీ ముగియనుండడంతో ముందస్తుగా మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ లలిత ఆధ్వర్యంలో మంగళవారం వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీటీసీలు, జెడ్పీటీసీ సభ్యులకు సన్మానించారు. ఎంపీపీ లలిత, వైస్ ఎంపీపీ నారాయణ్‌రెడ్డి, ఎంపీటీసీలు జీవన్, జయసారగ్, దత్తురాం పటేల్, నర్సవ్వ, విజయ, మండల కోఆప్షన్ సభ్యుడు ప్రకాశ్, పీఏసీఎస్ చైర్మన్ రత్నాకర్‌రావు తదితరులు ఉన్నారు.

సోన్: మండల కేంద్రంలోని పీహెచ్‌ఎసీలో వైద్యుడు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎంపీపీ మానస హరీష్‌రెడ్డి, జెడ్పీటీసీ జీవన్‌రెడ్డి, ఎంపీటీసీలు వనజకృష్ణప్రసాద్‌రెడ్డి, దాసరి లింగవ్వశ్రీ నివాస్ దంపతులను మంగళవారం సన్మానించారు. డాక్టర్ వైష్ణవి, వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ముధోల్: ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ ఆయేషాఅఫ్రోజ్‌ఖాన్ ఆధ్వర్యంలో ఎంపీటీసీలను పూలమాలలు వేసి సత్కరించారు. జెడ్పీటీసీ సరోజన, ఎంపీడీవో రాములు నాయక్, వైస్ ఎంపీపీ లావణ్య, ఎంపీటీసీలు శ్రీనివాస్‌గౌడ్, పోశెట్టి, లక్ష్మీ నారాయణ తదితరులు ఉన్నారు.

సంక్షిప్తంగా

సన్మానం

కడెం: మండలంలోని లింగాపూర్ జెడ్పీ ఉన్నత పాఠశాల నుంచి ఇటీవలే బదిలీపై వెళ్లిన, నూతనంగా వచ్చిన ఉపాధ్యాయులను మంగళవారం సన్మానించారు. హెచ్‌ఎం బచ్చు వెంకటరమణ, వాల్గొట్ కిషన్, రాజేశ్వర్, శ్యామ సుందరి, శివకుమార్, శేషాద్రి, మహేశ్, శ్రీనివాస్, కళావతి, కృష్ణవేణి, తదితరులు ఉన్నారు.

నర్సాపూర్(జి)లో..

నర్సాపూర్(జి): తురాటి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఎస్జీటీగా పనిచేసి పదోన్నతిపై తానూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయురాలు గడ్డం లక్ష్మిని మంగళవారం హెచ్‌ఎం లస్మన్న సన్మానించారు. కాంప్లెక్స్ హెచ్‌ఎం కిషన్‌రావు, నాయకులు గోవింద్‌రాజు, వీడీసీ అధ్యక్షుడు రాములు పాల్గొన్నారు.

లక్ష్మణచాందలో..

లక్ష్మణచాంద: బాబాపూర్ జెడ్పీ సెకండరీ పాఠశాల నుంచి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు గంగాధర్, సురేశ్, నూతనంగా ఇక్కడకు వచ్చిన కృష్ణ ప్రసాద్, సంజీవ్‌లను వీడీసీ ఆధ్వర్యంలో మంగళవారం సన్మానించారు. మాజీ ఎంపీపీ రాజేశ్వర్, మాజీ సర్పంచులు నారాయణ, రాజన్న, పాఠశాల హెచ్‌ఎం ధర్మేందర్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

కుంటాలలో..

కుంటాల: మండలంలోని కల్లూర్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడిగా పనిచేసిన వెంకట్‌రావు ఇటీవల పదోన్నతిపై భైంసా మండలం వానల్‌పాడ్ హెచ్‌ఎంగా వెళ్లారు. కాగా వీరిని మాజీ ఎంపీపీ సాయినేని భూలక్ష్మి మంగళవారం సన్మానించారు. సాయినేని నర్సింగ్‌రావు, కక్కెర ముత్యంరావు పాల్గొన్నారు.

ముధోల్ చేరిన పండరిపూర్ పాదయాత్ర

ముధోల్: ఆదిలాబాద్‌కు చెందిన పండరినాథ్ మహారాజ్ ఆధ్వర్యంలో సుమారు 100 మంది పాదయాత్రగా పండరిపూర్‌కు బయల్దేరారు. మంగళవారం ముధోల్‌కు చేరుకున్నారు. స్థానిక శివాలయంలో గ్రామకమిటీ ఆధ్వర్యంలో వారికి అన్నదానం ఏర్పాటు చేశారు.

దోమల నివారణకు చర్యలు

ఖానాపూర్: పట్టణంలోని పలు కాలనీల్లోని ఓపెన్స్ ప్లాట్లల్లో నిలిచిన నీటిలో దోమలు వృద్ధి చెందకుండా మున్సిపల్ చైర్మన్ చిన్నం సత్యం ఆధ్వర్యంలో చర్యలు చేపట్టారు. సిబ్బందితో 5వ వార్డు పరిధిలోని నీటి కుంటల్లో మంగళవారం ఆయిల్ బాల్స్ వేయించారు. కమిషనర్ మనోహర్, నాయకులు పరిమి సురేశ్, తదితరులు ఉన్నారు.

రాహుల్‌గాంధీ వ్యాఖ్యలపై నిరసన

ముధోల్: పార్లమెంట్‌లో రాహుల్‌గాంధీ చేసిన వ్యాఖ్యలపై మంగళవారం బీజేపీ నేతలు నిరసన తెలిపారు. ముధోల్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నిరసన కార్యక్రమాలు నిర్వహించి నినాదాలు చేశారు.

గ్రామీణ్ సపోర్ట్ ఫౌండేషన్ సేవలు భేష్

నిర్మల్‌రూరల్: గ్రామీణ్ సపోర్ట్ ఫౌండేషన్ సేవలు అభినందనీయమని జువైనల్ జస్టిస్ బోర్డు సభ్యుడు నరేశ్ కుమార్ పేర్కొన్నారు. మండలంలోని బాల సదనంలో గ్రామీణ్ సపోర్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దుప్పట్లు, నోటు పుస్తకాలు, వాటర్ బాటిళ్లు తదితర పంపిణీ చేశారు. సంస్థ మేనేజర్ శ్రీనివాస్, భరోసా కేంద్రం కోఆర్డినేటర్ జ్యోతి ఉన్నారు.

కెపాసిటర్లపై అవగాహన

లక్ష్మణచాంద: ప్రతి రైతు తమ బోరు మోటార్ల వద్ద కెపాసిటర్లు ఏర్పాటు చేసుకోవాలని విద్యుత్ ఏఈ మహేశ్ పేర్కొన్నారు. నర్సాపూర్ (డబ్ల్యూ) గ్రామంలో లైన్‌మెన్ ఛత్రపతి రైతులకు మంగళవారం కెపాసిటర్లపై అవగాహన కల్పించారు. బోరు మోటార్లకు రైతులు కెపాసిటర్లు వినియోగించుకోవాలని కోరారు. రైతులు 50 కెపాసిటర్లను కొనుగోలు చేయగా వాటిని అధికారులు మోటర్లకు బిగించారు.

నేడు కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

సారంగాపూర్: తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి బుధవారం మధ్యాహ్నం 3 గంటలకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు పంపిణీ చేస్తారని బీజేపీ మండల నాయకుడు తిరుమలచారి తెలిపారు. లబ్ధిదారులు సకాలంలో హాజరుకావాలని కోరారు.

మామడలో..

మామడ: మండల కేంద్రంలో బుధవారం బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి పర్యటించనున్నారు. రైతువేదికలో నిర్వహించే కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందిస్తారని తహసీల్దార్ సుధాకర్ పేర్కొన్నారు.

ఉపాధ్యాయులను కేటాయించాలి

నిర్మల్‌రూరల్: జిల్లాలో ఇటీవల జరుగుతున్న ఎస్జీటీ ఉపాధ్యాయుల బదిలీల్లో విద్యార్థులకు సరిపడా ఉపాధ్యాయులను కేటాయించాలని ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు భూక్య రాజేష్‌నాయక్ ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల కేటాయించకపోతే విద్యార్థులకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.

నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించాలి



తహసీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న గణేశ్

లోకేశ్వరం: రాష్ట్రంలో నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించాలని బీజేవైఎం మండల అధ్యక్షుడు మంద గణేశ్ డిమాండ్ చేశారు. స్థానిక తహసీల్దార్ మోతీరామ్‌కు మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం నిరుద్యోగులకు మొండిచెయ్యి చూపించినట్లుగా కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ అదేపంథాలో నడుస్తుందన్నారు. శంకర్, మురళీ, శ్రీనివాస్, గణేశ్, గంగాధర్ ఉన్నారు.

నర్సాపూర్(జి): నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించాలని తహసీల్దార్ శ్రీనివాస్‌కు బీజేవైఎం నాయకులు వినతిపత్రం అందజేశారు. 25 వేల టీచర్ పోస్టులతో మెగా డీఎస్సీ నిర్వహించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుత డీఎస్సీ పరీక్షకు నూతన తేదీలు ప్రకటించాలన్నారు. జిల్లా అధికార ప్రతినిధి నరేందర్, బీజేవైఎం మండల అధ్యక్షుడు రాజు, మండల ఉపాధ్యక్షుడు సవీన్, నాయకులు లక్ష్మణ్, సాయికృష్ణ, మహేశ్, విజయ్ గణేశ్, రాజు, ప్రవీణ్ పాల్గొన్నారు.

పంట వివరాలు నమోదు చేసుకోవాలి

భైంసాటౌన్: రైతులు ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో సాగుచేస్తున్న పంటల వివరాలను నమోదు చేసుకోవాలని వ్యవసాయాధికారులు సూచించారు. ఈ మేరకు మంగళవారం పట్టణంలోని గణేశ్‌నగర్‌లో రైతుల నుంచి పంటల వివరాలు తెలుసుకుని నమోదు చేశారు. తద్వారా పంట ఉత్పత్తుల విక్రయాల సమయంలో ఇబ్బంది లేకుండా ఉంటుందన్నారు. ఏఈవో శ్రీనివాస్‌గౌడ్, ఏఎంసీ మాజీ డైరెక్టర్ తోట రాము, రైతులు ఉన్నారు.

ఫిజియోథెరపి వైద్యశిబిరం

తానూరు: మండల కేంద్రంలోని భవిత కేంద్రంలో మంగళవారం దివ్యాంగులకు ఫిజియోథెరపి వైద్యశిబిరం నిర్వహించారు. మొత్తం 23 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీచేసినట్లు ఫిజియోథెరపిస్ట్ శ్రీనివాస్ తెలిపారు. ఐఆర్పీలు భూమన్న, రాము తదితరులు పాల్గొన్నారు.